# చిత్రప్రభ




## విజయ్ లియో సంచలనం

### ఆరు రోజుల్లో రూ.500 కోట్లు




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ లోకేష్ కనగరాజు దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ లియో ప్రేక్షకులని, అభిమానులని విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఇప్పటి వరకూ ఈ సినిమా 506.4 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. ఇది సెన్సేషన్ అని చెప్పాలి. 6 రోజుల్లో ఈ తరహా వసూళ్లు రాబట్టిన ఈ సినిమా, లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో సంజయ్ దత్, అర్జున్, ప్రియా ఆనంద్, గౌతమ్ మీనన్ తదితరులు కీలక పాత్రల్లో నటించగా, అనిరుద్ రవి చందర్ సంగీతం అందించారు.

## ఊ అంటావా.. తరహా హిట్టెప్పుడో!



పుష్ప సినిమాలోని ఊ అంటావా సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో అందరికి తెలిసిందే. సినిమాకి హైప్ తీసుకురావడంతో ఈ ఐటెం సాంగ్ భాగా ఉపయోగపడింది. ఇప్పటికి సోషల్ మీడియాలో ఊ అంటావా సాంగ్ ట్రెండ్ అవుతూ ఉంటుంది. అంతలా జనాల్లోకి ఆ సాంగ్ వెళ్ళిపోయింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతానికి ఇంద్రావతి హస్కీ వాయిస్ తోడు కావడంతో సాంగ్ ఎక్కడికో వెళ్ళింది. దీని తర్వాత బెనారస్, అన్ స్టాపబుల్, పెర్ఫ్యూమ్, అలా నిన్ను చేరి వంటి సినిమాలలో ఇంద్రావతి సాంగ్స్ పాడింది. అయితే ఇవేవీ కూడా జనాలకి పెద్దగా రిజిస్టర్ కాలేదు. ఇంద్రావతి అంటే పుష్ప మూవీ సాంగ్ మాత్రమే అందరికి గుర్తుకొస్తోంది. దానిని బీట్ చేసే స్థాయిలో సాంగ్ ఆమె నుంచి ఇంకెప్పుడు వస్తుందో చూడాలి.




## చీరకట్టులో డీజే భామ

డీజే టిల్లు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని తెగ అలరించింది నేహా శెట్టి. ఈ భామ తమ అందచందాలతో కుర్రకారుకి పిచ్చెక్కేలా చేసి.. కంటిపై నిద్ర లేకుండా చేస్తుంది.. చీర కట్టులో అందాల ఆరబోత చేస్తున్న నేహా శెట్టి క్యూట్ లుక్స్ అందరి మతులు పోగొడుతుంది. ప్రస్తుతం నేహా పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాలో గ్లామర్ డోస్ పెంచి యువతను కూడా ఆకట్టుకున్నారు.

## లియో దర్శకుడికి గాయాలు



తమిళ స్టార్ హీరో విజయ్ తలపతి, టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ మూవీ లియో అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ సూపర్ హిట్ గా నిలిచి.. బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్స్ రాబడుతోంది. ఇక లియో భారీ విజయం సాధించడంతో చిత్ర యూనిట్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఇందులో భాగంగానే దర్శకుడు లోకేష్ లియో ప్రమోషన్ కోసం కేరళ వెళ్లారు. అక్కడ లియో ప్రదర్శితమవుతున్న థియేటర్స్ ను సందర్శించాడు. లోకేష్ వస్తున్నారన్న విషయం తెలుకున్న ఆయన అభిమానులు థియేటర్స్ వద్దకు భారీగా చేరుకున్నారు. దీంతో ఓ థియేటర్ దగ్గర అపశృతి చోటుచేసుకుంది. లోకేష్ రాకతో పోలీసులు భారీ ఏర్పాట్లు చేసిన ఒక్కసారిగా జనాలు లోకేష్ మీదకు దూసుకువచ్చారు. దాంతో ఆయన ప్రమాదానికి గురయ్యారు.

## నాని సినిమాపై పుకార్లే పుకార్లు

నేచురల్ స్టార్ నాని కొత్త సినిమా 'సరిపోదా శనివారం' ఇటీవలే అధికారిక ప్రకటన వచ్చింది. తాజాగా లాంచనంగా షూటింగ్ కార్యక్రమాలు కూడా జరిగాయి. వివేక్ ఆత్రేయ సినిమా క్లాప్ పడకుండానే అంచనాలు ఆకాశానికి పెరిగేలా చేశాడు. పరిస్థితి చూస్తూ ఉంటే నానిని కొత్తగా చూపించడంతో పాటు హిట్ ఇచ్చేలా ఉన్నాడు అంటూ ఫ్యాన్స్ తెగ సంబర పడుతున్నారు. అసలు కథ ఏంటో కానీ ఈ లైన్ భలే ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి నాని, వివేక్ ఆత్రేయ సినిమా గురించి అప్పుడే రిలీజ్ సమయంలో ఎలా అయితే చర్చలు జరుగుతాయో అలాంటి చర్చలు మొదలు అయ్యేలా చేశారు.



మద్యం తాగి నానా హంగామా చేసిన వినాయకన్ అరెస్ట్ చేసి వదిలేసిన పోలీసులు

## జైలర్ విలన్ అరెస్ట్!

జైలర్ సినిమాతో ఫేమస్ అయిన వినాయకన్ ఇప్పుడు మరో ఘటనతో ట్రెండ్ అవుతున్నాడు. నిన్న రాత్రి జైలర్ విలన్ వినాయకన్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్టుగా తెలుస్తోంది. కేరళ ఎర్నాకులంలో వినాయగన్ నివాసం ఉంటున్నాడు. అక్కడ మద్యం సేవించి చుట్టు పక్కల వారికి బాగా ఇబ్బంది కలిగిస్తున్నాడట. అందుకే వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారని సమాచారం. న్యూసెన్స్ కేసు మీద అతన్ని పోలీసులు అరెస్ట్ చేయగా.. పోలీసులతో కూడా దురుసుగా ప్రవర్తించాడని సమాచారం. అందుకే జైల్లో పెట్టారని తెలుస్తోంది. ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తున్నా, విలన్ పాత్రలు పోషిస్తున్నా కూడా జైలర్‌తోనే గుర్తింపు వచ్చింది. ఒక్కసారిగా వినాయకన్ పేరు మార్మోగిపోయింది. రజినీతో ఢీ అంటే ఢీ అనే పాత్రలో కనిపించాడు. అద్భుతంగా నటించాడు. అందరినీ భయపెట్టాడు. నవ్వించాడు. విలన్‌కే ఎక్కువగా పేరు వచ్చింది. విలన్ గ్యాంగ్ చేసే డ్యాన్సులు, వారి కామెడీ సినిమాకు హైలెట్‌గా నిలిచింది. అలా వినాయకన్ పేరు ఒక్కసారిగా దక్షిణాదిలో ట్రెండ్ అయింది. అలాంటి వినాయకన్ పేరు ఇప్పుడు మరోసారి ఇలా ప్రచారంలోకి వచ్చింది. రీల్ లైఫ్‌లో విలన్లు జైలుకు వెళ్తుంటారు. కానీ ఇలా వినాయకన్ రియల్ లైఫులోనూ విలన్ అయ్యాడు. మద్యం తాగి అందరినీ ఇబ్బంది పెట్టడం, పోలీసులతో దురుసుగా ప్రవర్తించడంతో అతడ్ని అరెస్ట్ చేసినట్టుగా సమాచారం. అయితే ఆయన్ను కొద్ది సేపటికే రిలీజ్ చేసినట్టుగా తెలుస్తోంది.